TGTEL/25/A1907


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 111 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.15.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## జూబ్లీలో హస్తం హవా




హైదరాబాద్ అమృత్ తెలంగాణ:జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్ నుంచి ఆధిక్యాన్ని ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం కొనసాగింది. కాగా, ఈ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. శుక్రవారం యూసుఫ్‌గూడ లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి నవీన్ యాదవ్ ఆధిక్యంలో కొనసాగారు. మొత్తం 10 రౌండ్ల లెక్కింపు ముగిసేసరికి ఆయనకు 98,988 ఓట్లు రాగా, మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు వచ్చాయి.

ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యం

ఓట్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 8,911 ఓట్లు, బీఆర్ఎస్‌కు 8,864 ఓట్లు లభించడంతో.. 47 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్ తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. రెండో రౌండ్‌లో కాంగ్రెస్ 9,691 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ 8,609 ఓట్లు పొందింది. ఐదో రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ ఆధిక్యం 12,859 ఓట్లకు చేరింది. ఆరో రౌండ్ నుంచి తొమ్మిదో రౌండ్ ముగిసే సమయానికి కాంగ్రెస్ ఆధిక్యం 23,921 ఓట్లకు పెరిగింది. మధ్యలో కొన్ని రౌండ్లలో బీఆర్ఎస్ పుంజుకున్న ప్పటికీ కాంగ్రెస్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ విజయం దిశగా సాగింది. కౌంటింగ్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం కాగా, అందులోనూ కాంగ్రెస్‌కే ఎక్కువ ఓట్లు లభించాయి. మొత్తం 101 పోస్టల్ ఓట్లు పోలవ్వగా, 96 చెల్లిన ఓట్లలో కాంగ్రెస్‌కు 43, బీఆర్ఎస్‌కు 25, బీజేపీకి 20 ఓట్లు వచ్చాయి.

బీఆర్ఎస్ గట్టి పోటీ.. బీజేపీకి నిరాశ

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఆ పార్టీ తీవ్రంగానే శ్రమించింది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని గట్టి ప్రయత్నమే చేసింది. ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ప్రతి రౌండూ ముగిసేసరికి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత వెనుకంజలోనే ఉన్నారు. సానుభూతి ఏమాత్రం పని చేయలేదు. ఈ ఎన్నికలో ప్రభావం చూపుతామని భావించిన బీజేపీకి తీవ్ర నిరాశే ఎదురైంది. కేంద్ర మంత్రులు తిరిగినా ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపలేదు. ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

నోటాకు 1863 ఓట్లు

ఈ ఎన్నికలో ప్రధాన పార్టీలతో పాటు పలు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉండటం గమనార్హం. అయితే, ఏ అభ్యర్థికీ ఓటు వేయని వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. నోటాకు 1,863 ఓట్లు రావడం, ప్రధాన పార్టీల తర్వాత నాలుగో స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇతర అభ్యర్థులకు వెయ్యి కంటే తక్కువ ఓట్లు వచ్చినట్టు ఎన్నికల కమిషన్ వెల్లండించిన గణాంకాల ప్రకారం తెలుస్తోంది. మొత్తానికి ఈ ఉపఎన్నిక ఫలితం రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చినట్టయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడం బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బీఆర్ఎస్‌లో నిరాశ..కాంగ్రెస్‌లో ఉత్సాహం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో కేడర్‌లో నిరాశ నెలకొంది. అధికార పార్టీ కంటే ప్రచారంలో ముందున్నా ఓట్లు తక్కువగా రావడాన్ని తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను అన్ని రకాలుగా ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు రావడం.. మెజార్టీ కూడా భారీగా రావడం పట్ల బీఆర్ఎస్ నేతలు దిగులు చెందుతున్నారు. ఈ ఓటమి భవిష్యత్‌లో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏరకంగా ప్రభావం చూపించబోతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీలో జోష్ పెంచింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పాగా వేయొచ్చన్న ఉత్సాహంలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## మార్పుకు నాంది

**గంజాయికి బానిసైన యువకున్ని కోర్టు ద్వారా డి అడిక్షన్ సెంటర్ కు తరలింపు.**
**జిల్లాలో మొట్టమొదటిసారిగా కోర్టు ద్వారా నయమయ్యేంతవరకు డి అడిక్షన్ సెంటర్కు లో చికిత్స.**
**తల్లిదండ్రుల పూర్తి అనుమతితో వ్యక్తిని డి అడిక్షన్ సెంటర్కు తరలింపు.**
**తల్లిదండ్రులు వ్యసనాలకు అలవాటైన పిల్లల భవిష్యత్తు కై జిల్లా పోలీసుల సహాయాన్ని సంప్రదించవచ్చు.**
**మార్పు కావాలనే, పిల్లల ఉజ్వల భవిష్యత్తు ను కోరుకునే కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసుల పూర్తి సహాయం.**
**వాట్సాప్ ద్వారా జిల్లా ఎస్పీ 8712659973 నంబర్ కు సమాచారం అందజేయండి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసుల సహాయంతో గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడి, గంజాయికి బానిసై న గుడిహత్నూర్ మండలానికి చెందిన ఒక వ్యక్తిని తన తల్లిదండ్రుల పూర్తి అనుమతితో న్యాయస్థానం ముందు హాజరుపరచగా భాధితునికి పూర్తి నయం అయ్యేంతవరకు పట్టణంలోని డవ్ సెంటర్ నందు చికిత్సను అందించాలని ఆదేశించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ మొట్టమొదటిగా జిల్లాలో మార్పుకు నాంది పడిందని, గంజాయికి మాదకద్రవ్యాలకు బానిసగా మారిన వ్యక్తులకు నయం చేసేందుకు జిల్లా పోలీసు యంత్రంగా సరికొత్త ఆలోచనతో ముందుకు వెళుతుందని తెలిపారు.

వివరాలలో

12.11.2025 న మధ్యాహ్నం 15.40 గంటలకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా గూడిహత్నూర్ గ్రామం హిందుస్థాన్ ధాబా వద్ద వ్యక్తి ఒకరు గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారం అందింది. వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమానాస్పదంగా తిరుగుతున్న రాథోడ్ దేవిదాస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు గంజాయి సేవిస్తున్నట్లు అంగీకరించగా, డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్షించగా THC పాజిటివ్‌గా వచ్చింది. అనంతరం డ్రగ్ టెస్ట్ కిట్ కంటైనర్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, స్టేషన్‌కు తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేయబడింది.

మార్పును కోరుకునే తల్లిదండ్రులు వ్యసనాలకు బానిసైన వ్యక్తుల అలవాట్లను మార్చేందుకు జిల్లా పోలీసుల వద్దకు వచ్చినట్లయితే వారికి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యసనాల బారిన పడిన వ్యక్తులను మార్చేందుకు న్యాయస్థానం ద్వారా సహాయం అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును కోరుకునే తల్లిదండ్రులు, మార్పు కోరుకునే తల్లిదండ్రులకు సదవకాశంగా దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ గాని, ఎలాంటి సహాయ సహకారాలకైన మెసేజ్ యువర్ ఎస్పి ద్వారా ఏర్పాటు చేసిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు.




## ప్రత్యామ్నాయం మేమే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటేసిన ప్రజలకు, కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు ప్రకటించారు. అనుభవం లేకున్నా ఎన్నికల్లో పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించిన మాగంటి సునీతను ఆయన అభినందించారు. జూబ్లీహిల్స్ ఫలితం తమను నిరుత్సాహపరిచిందని చెప్పారు. రెండేండ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ఎత్తిచూపడంలో ఎన్నికల్లో తమ పార్టీ నిజాయితీగా, చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఎలా జరిగాయో ప్రజలు గమనించారని అన్నారు.

బీఆర్ఎస్ గెలుస్తుందని అన్ని సర్వేలూ, ఏజెన్సీలు ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ ఎన్నికలు కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని వివరించారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. దీన్ని సానుకూల అంశంగా పరిగణిస్తామని చెప్పారు. 2014 నుంచి 2023 వరకు ఏడు ఉప ఎన్నికలు జరిగాయనీ, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఒక సీటులోనూ గెలవలేదని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఒకటి, రెండు కార్పొరేటర్లకే పరిమితమైందని చెప్పారు. ఒక్క ఉప ఎన్నికల్లో గెలవకపోయినా, డిపాజిట్లు కోల్పోయినా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, ఆరు గ్యారంటీల అమలు గురించి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని అన్నారు. కులం, మతం పేరుతో రాజకీయం చేయలేదన్నారు. ప్రజలకు అవసరమైన అంశాలను మాత్రమే ప్రచారం చేశామని వివరించారు. తాము పదేండ్లలో జూబ్లీహిల్స్‌లో రూ.5,328 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పారు. కాంగ్రెస్ ఎగ్గొట్టిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన బాకీ కార్డు రూపంలో ప్రజల వద్దకు వెళ్లామని అన్నారు.

హైడ్రా నుంచి మొదలుకుని ఆటో డ్రైవర్ల సమస్యల వరకు అనేక అంశాలను ప్రచారం చేశామన్నారు. తమ ఒత్తిడి కారణంగానే ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారని గుర్తు చేశారు. మంత్రివర్గంలో అజహరుద్దీన్‌కు స్థానం దక్కిందని వివరించారు. కాంగ్రెస్ అక్రమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఈసీ, పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఫిర్యాదులు చేశామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడికి దొంగ ఓట్లున్నాయని చెప్పినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజా తీర్పును తాము గౌరవిస్తామని అన్నారు. ఈ ఫలితాలపై ఆత్మవిమర్శ చేసుకుంటామని చెప్పారు. బీజేపీ డిపాజిట్ కోల్పోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయం ఫలించిందని చెప్పారు. ఆర్ఎస్ బ్రదర్స్ (రేవంత్‌రెడ్డి, బండి సంజరు) సమీకరణం కలిసొచ్చిందని అన్నారు. ఈ ఫలితాలను చూసి నిరాశ చెందబోమనీ, ప్రజల్లో ఉంటాం, ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు.

కేసీఆర్‌ను తిరిగి సీఎం చేసేదాకా విశ్రమించబోమని అన్నారు. లగచర్ల నుంచి అనేక కాంగ్రెస్ అరాచకాలు, అక్రమాలు, అవినీతిని ఎండగట్టామని వివరించారు. పశ్చిమబెంగాల్‌లో మాదిరిగా ఇక్కడ కూడా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం సీఎం రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగారని అన్నారు. పది స్థానాల్లో ఉప ఎన్నికలు వసే ఎలా ఎదుర్కొంటారోనని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే బలంగా కొట్లాడ తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జి జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, వి శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, బాల్క సుమన్ పాల్గొన్నారు.

## సంపద సృష్టితోనే పేదరిక నిర్మూలన

విశాఖపట్నం :అమృత్ తెలంగాణ:సంపదను సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలిరచడం సాధ్యమవుతురదని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ దేశాల నుంచి వచ్చిన పలు సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానిమోడీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తున్నా యని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక వసతుల కల్పన, వివిధ రంగాల్లో పెట్టుబడులు వంటి అరశాల్లో కృషి జరుగుతోందన్నారు. ఈ-గవర్నెన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రా ద్వారా వేగంగా సేవలుఅందుతున్నాయనిచెప్పారు. దేశంతోపాటు, రాష్ట్రంలోనూ పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమన్నారు. అభివృద్ధికి చంద్రబాబు రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారని ప్రశంసించారు. రానున్న రెరడు మూడేండ్లలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం దేశానికి గేట్‌వేలాగా మారుతోందని చెప్పారు. ఇటీవలే విశాఖను కేంద్ర ప్రభుత్వం సురక్షితమైన నగరంగా ప్రకటించిందని తెలిపారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా రాష్ట్రంఎదుగుతోందని, రాష్ట్రంలోవిశాఖ పెట్టుబడులకు కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. పారిశ్రామిక వేత్తల కోసంరాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇస్తోరదని, దీనికోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలను ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారంటీ కూడా ఇస్తామన్నారు. ఈ పెట్టుబడుల సదస్సుకు 72 దేశాలనుంచి500 మందివిదేశీ ప్రతినిధులు వచ్చారని తెలిపారు. 2,500 మంది పారిశ్రామిక వేత్తలు,వివిధ రంగాల ప్రతినిధులు కూడా సదస్సుకు వచ్చినట్టు చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలోఏరోస్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్, సెమీ కండకర్లు, డిఫెన్స్ వంటి రంగాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటుచేసేరదుకు ప్రోత్సాహాన్ని అరదిస్తున్నట్లు, త్వరలో డ్రోన్ టాక్సీలను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

# ర్యాగింగ్ - డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ రిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ర్యాగింగ్, డ్రగ్స్, మత్తు పదార్థాల ప్రమాదాలపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, ర్యాగింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లు యువజీవితాన్ని అంధకారంలోకి తీసుకెళ్తాయని అన్నారు. చట్టపరంగా ఇవి తీవ్రమైన నేరాలు. కఠిన శిక్షలు ఉంటాయి అని హెచ్చరించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించి, విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంచి అలవాట్లు, మంచి స్నేహాలు, మంచి లక్ష్యాలు మాత్రమే ఉజ్వల భవిష్యత్తుకి దారితీస్తాయన్నారు. దురలవాట్లకు దూరంగా ఉంటేనే జీవితంలో ఎదగవచ్చన్నారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద అంశాలు కన్పించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నందున విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సి.ఎం. రాజ్యలక్ష్మి, రిమ్స్ సంచాలకులు డా. జైసింగ్ రాథోడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్రాల నాగేశ్,రిమ్స్ బోధన-భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ర్యాంక్ సాధించాలంటంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పాల్గొన్న అడ్వకేట్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ లోని బార్ అసోసియేషన్ హాల్ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల నియామకం కోసం అభ్యర్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో రాణించాలంటే ప్రాక్టీస్ అత్యవసరమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. అభ్యర్థులు గత పరీక్షల ప్రశ్నపత్రాలు ప్రాక్టీస్ చేయాలనీ, ఒక్కకరికి ఒక విధంగా జ్ఞాపకశక్తి ఉంటుందని అన్నారు. సిలబస్ వారిగా ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకొని, స్మార్ట్ గా చదవాలనీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు ఒక లక్ష రూపాయల ప్రోత్సాహకం, ఫైనల్ అయ్యాక మరో లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు సంక్షేమ శాఖల ద్వారా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. తను చాలా ఇష్టంతో IAS చదివానని, ఐఏఎస్ చదివే సమయంలో పొందిన అనుభవాలను అభ్యర్థులతో పంచుకున్నారు. ఆదిలాబాదు జిల్లా ప్రజలతో ఎనలేని అనుబంధం ఏర్పడిందని, జిల్లాలో పని చేయడం చాలా సంతొషంగా ఉందని అన్నారు. అనంతరం కలెక్టర్ ను బార్ అసోసియేషన్ అధ్వర్యంలో సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్, న్యాయవాదులు, శిక్షణ అభ్యర్థులు, పాల్గొన్నారు.

# ఆధార్ సేవల్లో వేగం, ఖచ్చితత్వం పెంచాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ఆధార్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో ఆధార్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆధార్ – మీసేవ ప్రత్యేక సమీకృత శిబిరాల్లో దరఖాస్తు చేసిన విద్యార్థులకు మంజూరైన ఆధార్ కార్డులు, ఆదాయ, నివాసతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఆధార్ కేంద్ర నిర్వాహకులకు ల్యాప్‌టాప్‌లను కూడా అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సేవల్లో ఆధార్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జిల్లాలో ఆధార్ నమోదు, అప్డేట్ ప్రక్రియల్లో కొన్ని సాంకేతిక సమస్యలు వస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మీసేవ, ఆధార్ ఆపరేటర్లు పరస్పర సమన్వయంతో పని చేస్తే మాత్రమే ప్రతి దరఖాస్తు ఖచ్చితత్వంతో, నిర్ణీత గడువులో పూర్తి చేయగలమని స్పష్టం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకూడదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, EDM రవి, సెక్టోరల్ అధికారి రఘురమణ, ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వాహకులు, మండల తహశీల్దార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే మంచి పౌరులుగా ఎదిగితేనే సమాజాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.






అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాలలో అంతర్భాగమైన ఆరోగ్య జాతర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,

భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు అంటే ఆయనకేంతో ఇష్టమని, విద్య సంస్థలు, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రధాని ఉన్న సమయంలోనే ప్రారంభం అయ్యామని, ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల ద్వారా అన్ని అంశాలపై వారంలో రోజుకు ఒక అంశం చొప్పున అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు వారి తల్లి దండ్రుల్లో మార్పులు రావడం జరిగిందన్నారు. ఈ రోజుతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పదవతరగతి లో టాప్ 10 విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లను అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉన్నత స్థాయి విద్య సంస్థల్లో సీట్ ఫ్రీ గా లభిస్తుందని అన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామంలో మెడికల్ షాప్ మంజూరుకు స్వయం సహాయక సంఘాల ను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిఆర్డీఓ ఆదేశించారు. అంతకుముందు ఉపాధి హామీ(జల్ సంచయ్ జన్ బాగిదారి) పథకం అమలులో భాగంగా న్యూట్రీ గార్డెన్, RO వాటర్ ప్లాంట్ ప్రారంభించి కలెక్టర్ మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపీడీవో, ఏంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

## పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





పిల్లలు చదువుతోపాటు ఆటలు కూడా ఆడాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ లోని బాల సదనంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఉన్నతాధికారులు చిన్నారులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి అభిరుచులు, చదువు, అవసరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత నిర్మల్ బాల సదనమే పిల్లలకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందించిన సంస్థగా నిలిచిందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ కార్డులతో పిల్లలు పూర్తిగా ఉచిత వైద్య సేవలను పొందగలరని చెప్పారు. అలాగే ప్రభుత్వం జారీ చేసే ఇతర గుర్తింపు పత్రాలను కూడా ప్రత్యేకంగా పిల్లల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు. ఇటీవల విద్యార్థులను హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంకి వైజ్ఞానిక యాత్రగా తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, పిల్లలంతా ప్రతిరోజూ పాఠశాలకు వెళుతూ చక్కగా చదువుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్ని వేళలా అండగా ఉంటామని, ప్రతిరోజు ఆటలు ఆడి శారీరకంగా చురుకుగా ఉండాలని సూచించారు. బాల సదనం సిబ్బంది పిల్లలను తమ సొంత బిడ్డల్లా చూడాలని, చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని ఆదేశించారు.

పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి చదువుతోపాటు ప్రతిరోజు ఆటల్లో పాల్గొనాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి సూచించారు. చిన్నారులతో మాట్లాడిన ఆమె, వారి ఇష్టాలు తెలుసుకుని, బాలల దినోత్సవం ప్రాధాన్యాన్ని వివరించారు. పిల్లలు నిరాశ చెందకుండా, అధికారులు ఎల్లప్పుడూ వారి కోసం ఉండాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, పిల్లలకు బట్టలు, దుప్పట్లు, ఫలాలు కలెక్టర్, జిల్లా జడ్జి, అదనపు కలెక్టర్లు అందజేశారు. అలాగే బాల సదనంలోని డార్మెటరీ, వంటగది, ఇతర పరిసరాలను పరిశీలించిన ఉన్నతాధికారులు, పిల్లలకు ప్రతిరోజూ మంచి, పోషకాహార కలిగిన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎసిఎస్ సెక్రటరీ రాధిక, డీఈవో భోజన్న, ఎంపీడీవో గజానన్, ఐసిడిఎస్ అధికారి మురళి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# “ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ పై ప్రైవేట్ వైద్యులతో సమావేశం” పాల్గొన్న జిల్లా వైద్యాధికారి రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో కెమికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 మరియు pc & pndt act పై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలను మరియు పిసిపి ఎన్డిటి నిబంధనలను అందరు వైద్యులు పాటించాలని సూచించారు. ప్రతి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించాలని, సర్వీస్ చార్జెస్ లిస్ట్ ప్రదర్శించాలని, ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యుల పేర్లు అందిస్తున్న సేవలను తెలపాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్స్ నయనా రెడ్డి ,సౌమ్య, ప్రత్యూష, ఆశిష్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ రామచంద్ర రెడ్డి, స్టేట్ సెక్రటరీ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్ జిల్లాలోని ప్రైవేట్ వైద్యులు మరియు కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గెలుపు జోష్.......

# అంబురాన్ని అంటిన కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



జూబ్లీహిల్స్ లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు



నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 14 అమృత్ తెలంగాణ బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 వేల భారీ మెజార్టీతో నవీన్ యాదవ్, గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని మన ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొనె కళ్యాణ్, పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రావు పటిల్, భైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, మాజీ జడ్పీ చైర్మన్ రాజన్న, మాజీ జెడ్పిటిసి ఉత్తమ్ భలే రావు, మాజీ ఆత్మ చైర్మన్ పోతా రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,దుప్పి గణేష్ మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దిక్షిత్,ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశెట్టి,ఖాళీద్ ఖాన్, సాబీర్,రసూల్ కురేషి,ఆకాష్ మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో ఎడ్ బిడ్ లో కాంగ్రెస్ సంబరాలు...... పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు..



కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

నిర్మల్ జిల్లా ముధోల్ నవంబర్ 14 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భముగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎడ్ బిడ్, ముధోల్ లో శుక్రవారం రాత్రి 7 గంటలకు అన్ని వర్గాల ప్రజలతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో నవీన్ యాదవ్ గెలుపు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్లతో నగరాల్లో మేయర్ గా గెలిపించుకుంటామని గ్రామాల్లో కార్యకర్తలు దిమ వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తో కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సవం పెరిగినది 50 రోజుల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి హైదరాబాద్ నగర మేయర్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమావ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బీజంకిసాయం రెడ్డి గుంత సాయన్న సుంక రాములు ఎక్స్ సర్పంచ్ కన్నన్న ఎస్కే హైమత్ మహేష్ కాశన్న జలి గంగన్న లక్ష్మన్న రాములు సాయన్న సూరి ముధోల్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కే గురు ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు

# ఇన్వెస్టిగేషన్ నిందితులకు శిక్ష పడేలా క్వాలిటీగా చేయాలి. జిల్లా ఎస్పీ: అశోక్ కుమార్






మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 14: నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అఫీసర్లు కు సూచించారు. శుక్రవారంనాడు వార్షిక తనిఖీల్లో భాగంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. డిఎస్పి కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు.ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5%o% ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా సి.ఐలు, ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని రాములు సూచించారు. తరచుగా సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సబ్ డివిజన్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయ చేసే వారిపై నిగా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించి గంజాయి ని సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పి రాములు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్ బాబు, ఎస్సై లు కిరణ్ కుమార్, అనిల్, రాజు, చిరంజీవి, శ్రీధర్ రెడ్డి,నవీన్, రామచంద్రం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నబహు సాటే విగ్రహ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 14 అమృత్ తెలంగాణ బైంసా పట్టణ కేంద్రంలో అన్న బహు సాటే విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం తో పాటు వస్తాద్ లాహుజీ సాల్వేగారి జయంతి కార్యక్రమం లో పాల్గొన్నా ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి. మాట్లాడుతూ దేశ సేవకు అంకితమైన మహానుభావులను ఎప్పుడు మర్చిపోవద్దని తెలిపారు కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొనె కళ్యాణ్,PACS చైర్మన్లు నారాయణ రావు పటిల్,దేవేందర్ రెడ్డి, భైంసా AMC వైస్ చైర్మన్ MD ఫరూక్ అహ్మద్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పటి వెంకటేష్,మాజీ జడ్పీ చైర్మన్ రాజన్న,మాజీ ఆత్మ చైర్మన్ పోతా రెడ్డి మరియు మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,దుప్పి గణేష్ మాజీ ఎంపీటీసీ మాణిక్ రావు,విఠల్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దిక్షిత్,AMC డైరెక్టర్ అరుణ్ మరియు నాయకులు పోశెట్టి,ఖాలీద్ ఖాన్, సాబీర్,రసూల్ కురేషి,ఆకాష్ మరియు తదితరులు ఉన్నారు.



అన్న బహు సాటే విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

# జూబ్లిహిల్స్ లో గెలిసిన కాంగ్రెస్ కోరుట్లలో సంబరాలు.

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 14: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు పిలుపు మేరకు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ ముందు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కోరుట్ల పోలీస్ స్టేషన్ లో సి సి కెమరాలు. పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్







కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 14 ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు. సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడంలో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది" అని అన్నారు. ఇప్పటికే జగిత్యాల, మెట్ పల్లి, ధర్మపురి, కోరుట్లలో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. కెమెరాలు పోలీసుల మూడో నేత్రం ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పని చేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు. కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు.ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం అని, ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో డమ్మీ కమిటీ,

**సభ్యులు ఒకే పత్రిక విలేకరులు**

**జగిత్యాలలో అన్ని పత్రికలలో పనిచేస్తున్న విలేకరులతో ఏర్పడిన అసలు కమిటీ ఆగ్రహం**

**ఒకే పత్రిక గ్రూపుని బహిష్కరించి వారిపై రాష్ట్ర కమిటీ కఠిన చర్య.**

జగిత్యాల, అమృత్ తెలంగాణ నవంబర్ .14తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేరుతో జగిత్యాల జిల్లాలో ఒకే పత్రిక సంస్థ విలేకరులు అని చెప్పుకొని తిరుగుతున్న కొంతమంది వ్యక్తులు తాము అధ్యక్షులు,కార్యదర్శులమని తప్పుడు ప్రచారం చేస్తూ, సంఘ నిర్మాణానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.

సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిపై రాష్ట్ర కమిటీ ఇప్పటికే చర్యలు తీసుకుని సస్పెన్షన్‌లు విధించిన విషయం తెలిసినదే.ఇలాంటి చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ ఇకపై సహించదని జిల్లాలో అన్ని పత్రికల లో పనిచేస్తున్న విలేకరుల తో ఏర్పడిన కమిటీ స్పష్టం చేసింది.జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్రావు లు బసవ పున్నయ్య పని చేసే ఒకే సంస్థ విలేకరుల పేరుతో చేస్తున్న తప్పుడు ప్రచారాలను కార్యక్రమాలను వివరించారు.

టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో చాటుమాటున కొంతమంది బసవ పున్నయ్య పని చేసే సంస్థ విలేకరుల పేరుతో వేసుకున్న డమ్మీ కమిటీలను ప్రచారం చేస్తూ, తమను తాము జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులుగా చూపించుకుంటున్నారు.ఇది సంఘ బైలాస్‌కు విరుద్ధమైన చర్య. వారికి సభ్యత్వం లేదుబీ కాబట్టి వారు సంఘంలో ఏ పదవికీ, ఏ కమిటీకి అర్హులు కారని స్పష్టం చేశారు.

సంఘ నియమావళి ప్రకారం మాత్రమే చెల్లుబాటు అయ్యే కమిటీ కొనసాగుతుందని తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, సంఘ కార్యకలాపాలను అపహాస్యం చేయడం అసహ్యకరమైన చర్య అని తెలిపారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలకు సభ్యులు లోబడవద్దని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కమిటీ కఠిన నిర్ణయం – యూనియన్ విద్రోహి బసవ పున్నయ్య టీం సస్పెన్షన్.

సంఘ ఐక్యతకు భంగం కలిగించే చర్యల నేపథ్యంలో రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి పేరుతో కుట్ర రాజకీయాలు చేస్తున్న బసవ పున్నయ్య ను సస్పెండ్ చేసిన విషయం తెలిసినదే. బసవ పున్నయ్య ఒక వర్గాన్ని ఏర్పరచుకుని సంఘం విభజనకు పాల్పడినందున, అతనిని టీడబ్ల్యూజేఎఫ్ నుండి బహిష్కరించామని వివరించారు.

అతను ఏర్పాటు చేసిన అనధికార కమిటీని రాష్ట్ర కమిటీ చెల్లనిదిగా ప్రకటించినట్లు కూడా జిల్లా నాయకులు తెలిపారు.జగిత్యాల జిల్లా కమిటీగా తప్పుడు ప్రచారం చేస్తున్న బెజ్జంకి కరుణాకర్ రావు, సామ జీవన్ రెడ్డి, ఆతిక్ లకు టీడబ్ల్యూజేఎఫ్‌లో ఎలాంటి సభ్యత్వం లేదని తెలిపారు.

వీరిని సంఘం గుర్తించదని, సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నందున వీరిని గతంలోనే బహిష్కరించినట్లు జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

చట్టపరమైన హెచ్చరిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి

మా అనుమతి లేకుండా టీడబ్ల్యూజేఎఫ్ పేరును వాడితే అది చట్టపరమైన నేరం అవుతుంది.

సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము, అని టిడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్రాన్, రవీందర్రావులు హెచ్చరించారు.

రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గుర్తింపు లేని వ్యక్తులతో ఎలాంటి అధికారిక లేదా అనధికార సంబంధాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల జిల్లాలో చెల్లుబాటు అయ్యే ఏకైక కమిటీ మా ఆధ్వర్యంలోనే కొనసాగుతుంది, అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవరాజు ఆర్.శ్రీనివాస్, బలిజ రాజిరెడ్డి(నేటి ఉదయం), దశరథం(మన తెలంగాణ), ముబీన్(ఆంధ్రప్రభ),

జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగర్ శ్రీనివాస్ (జ్యోతి), టిడబ్ల్యుఎఫ్ జిల్లా కమిటీ నాయకులు కాసం శ్రీనివాస్ రెడ్డి(ప్రజా క్రాంతి), ఉత్తం మహేష్(సూర్య),అనంతుల కాంతారావు(తెలంగాణ శక్తి), బాస మహేష్ పటేల్(జనం పవర్), రాగం రమేష్, వీర్ల కిషన్ రావు(నేటి కేసరి), చింత గంగాధర్(మెట్రో ఈవినింగ్), ఎం.శ్రీనివాసరావు(ద ఫ్రీడమ్ ప్రెస్ ఇంగ్లీష్ డైలీ), ఆముద లింగారెడ్డి(పృథ్వి డైలీ), పిప్పరి శ్రీనివాస్(మనం), మాకు రాజలింగం(జనం సాక్షి),ముల్క రాజేశం(న్యూస్ పవర్), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), వేముల కృష్ణ (క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్(ప్రజా సాక్షి), కడలి మోహన్రావు(తెలంగాణ వాణి), చందన్ కుమార్ (న్యూస్ 9), ఎం.గంగాధర్(తెలుగు ప్రభ), ప్రవీణ్ ( మెట్రో) తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు, పార్టీ శ్రేణుల సంబరాలు

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ప్రజా పాలనకు నిదర్శనం: బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



కాంగ్రెస్ గెలిచిన సందర్భంగా సంబరాలు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవాన్ని జరుపుకున్నారు. సోనియా, రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి అనుకూలంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ల పాత్ర కీలకంగా ఉందని, ప్రచారంలో వారికి అండగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రత్యేక కార్యకర్తల బృందాన్ని పంపించడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే ఈ గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు.

మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ మాజీ సర్పంచ్ గజాన నాయక్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, మన్సూర్ ఖాన్,బషీర్ బాయ్, దత్తు,నవీద్ ఖాన్, అప్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్,నవీన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కుదురుపాక సురేష్, అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం .. గ్రామాల్లో సంబరాలు.

## జువ్వాడి నరసింగరావు పిలుపు మేరకు మొగిలిపేట లో సంబరాలు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 14 జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా ,మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మరోసారి ప్రజపాలనకు పట్టం కట్టారని,ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఏ ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ఖచ్చితంగా ఎదుర్కొని విజయం సాధించి సంక్షేమం ,అభివృద్ధిని సమపాళ్ళలో తీసుకెళ్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు .అంతేకాకుండా



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని వారన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి జలపతిరెడ్డి,గోల్కొండ రమేష్,మాసుల బుచ్చిరెడ్డి,మాసుల చిన్నయ్య, మిట్టపల్లి మహేష్, ఎనెడ్ల లింగారెడ్డి, బండపల్లి నర్సయ్య,నైనేని రాజేందర్,గంధం రాజేశం,గంధం రాజేందర్, గంగుల జగదీష్ ,మెండే అశోక్ ,ఎల వినోద్,ముక్కెర రాజేందర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# బోథ్ నియోజకవర్గంలో ఘనంగా జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

మన బీసీ బిడ్డను ఓడించడానికి బిఆర్ఎస్ నాయకులు చాలా విశ్వప్రయత్నాలు చేశారు,కానీ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు – ఆడే గజేందర్ ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం – ఆడే గజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా బోథ్ నియోజకవర్గంలో 10కి 10 జడ్పీటీసీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు





ప్రజలకు నమస్కారం తెలియజేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. నేరడిగొండ మండల కేంద్రం లో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఇది ఒక రెఫరెండమని నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు ఆ పార్టీని విశ్వసించలేదన్నారు. ఇదే ఊపుతో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేసారు.గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు: ఎస్ఐ బిట్ల పెర్సిస్



ముధోల్ :అమృత్ తెలంగాణ: నేటి బాలలే రేపటి పౌరులని ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం కూడా నిర్వహించారు. దీంతో విద్యార్థులు తీసుకొచ్చిన వివిధ రకాల తినుబండారాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రతి రోజూ తప్పనిసరిగా పోషకాహారంను తీసుకోవాలని ఎస్ఐ అన్నారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్,భీంరావ్ దేశాయ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరుంచూ శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ హాజరయ్యారు.ప్రత్యేక అవసరాలు గల చిన్నారులతో కలిసి అతిథులు కేక్ కట్ చేసి వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..అమన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం కూడా భవిత కేంద్రంలోని అంగవైకల్యాలు కలిగిన విద్యార్థుల కోసం అంకితభావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయం. ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు కలిసి ఇలాంటి పిల్లలకు మరిన్ని అవకాశాలు, మరింత మద్దతు అందించే దిశగా ముందుకు రావాలి. పిల్లలకు అవసరమైన ప్రేమ, శ్రద్ధ, ప్రోత్సాహం ఇవ్వడం మనందరి సామూహిక బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమన్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్ఫాత్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, ప్రిన్సిపాల్ రాజన్న,అజీమ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ఉన్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..భారత ప్రజాస్వామ్యానికి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజు ప్రతి భారతీయుడూ గౌరవంతో స్మరించుకోవాలి. దేశంలో శాస్త్ర విజ్ఞానం, పరిశ్రమల వికాసం, విద్యా రంగ విస్తరణకు నెహ్రూ చూపిన దారి అమూల్యం. రైతు, కార్మికుడి అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు ఆయన. నెహ్రూ చూపిన అభివృద్ధి మార్గంలో కిసాన్ కాంగ్రెస్ కట్టుబడి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.నెహ్రూ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని, దేశ అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నార్నూర్ మాజీ సర్పంచ్ గజాన నాయక్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, మన్సూర్ ఖాన్,బషీర్ బాయ్, దత్తు,నవీద్ ఖాన్, అప్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్,నవీన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కుదురుపాక సురేష్, అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్‌ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్దీ మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ



సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ– యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్ స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.






ఈశాన్యామహేశ్వరి

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్



తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com